# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

## రాత్రి కరెంటుతో నరకం అనుభవించాం..

**- తోట రాజు, చౌటపెల్లి రైతు**



పర్వతగిరి: కాంగ్రెస్ పార్టీ గెలిస్తే రైతులకు మళ్లీ కరెంటు కష్టాలు మొదలవుతాయి. మూడు గంటలు ఇస్తామని, రైతులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని ఆ పార్టీ నాయకులు చెబుతున్నరు. గతంలో కాంగ్రెస్ పాలనలో రాత్రి పూట కరెంటుతో అనేక ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు కాంగ్రెస్ వస్తే అవే కష్టాలు పడాల్సి ఉంటుంది. అందుకే రైతుల కోసం ఆలోచించే కేసీఆర్ వస్తేనే తెలంగాణ మరింత బాగుపడుతుంది. అడ్డదిడ్డమైన హామీలతో అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్ నాయకుల కపట నాటకాలను ప్రజలు తెలుసుకోవాలి. రైతులను ఆదుకున్నది ఎవరో ఆలోచించాలి.

## మళ్లా ఆ బాధలు పడలేం..

**- పోలు లక్ష్మీనారాయణ, రైతు, సోమిడి**

కాజీపేట : కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో కరెంటు కోసం విపరీతంగా గోసపడ్డాం. ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉండేది. రెక్కల కష్టాన్ని నమ్ముకుని పంటల సాగు చేపట్టే రైతులు పడిన బాధలు వర్ణనాతీతం. రాత్రి వేళల్లో పొలం కాడికి వెళ్లి విద్యుత్ షాక్‌తో ఎంతోమంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. అయినా అప్పటి కాంగ్రెస్ పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఒక్కరికి కూడా పరిహారం ఇవ్వలేదు. నేడు కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తున్నది. రైతులు సంతోషంగా ఉన్నారు.



## 3 గంటల కరెంటు సరిపోదు

**- బండ మాధవరెడ్డి, రైతు, ధర్మసాగర్**



ధర్మసాగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కర్ణాటకలో ఇస్తున్నట్లు, ఇక్కడ కూడా మూడు గంటలే కరెంటు ఇస్తామని ఇటీవల ఆ రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పడం సిగ్గుచేటు. ఆ మూడు గంటల కరెంటు తెలంగాణ రైతులకు సరిపోదు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రాజెక్టులు పూర్తి చేయడం వల్ల భూగర్భ జలాలు పెరిగాయి. ఒకప్పటి వ్యవసాయానికి ఇప్పటి వ్యవసాయానికి చాలా తేడా ఉంది. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలోని రైతులందరికి 24 గంటల కరెంటు ఇస్తున్నారు. మాకు అవసరం ఉన్నప్పుడు బాయి దగ్గరకు పోయి పంటలకు నీళ్లు పెట్టుకుంటున్నాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మూడు గంటల విద్యుత్ సరిపోతుందని చెప్పడం కరెక్టు కాదు. రైతుల పక్షపాతి అయిన సీఎం కేసీఆర్‌కే మేము అండగా ఉంటాం. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతాం. బీఆర్ఎస్‌కే పట్టం కడుతాం.

## కాంగ్రెస్.. రైతుల ఉసురు తీసింది

**- పిండి శ్రీనివాస్, వ్యాపారి, మచిలీబజార్**



హనుమకొండ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ కరెంటు కష్టాలు తప్పవు. గతంలో ఈ పార్టీ పాలనలో కరెంటు లేక రైతులతో పాటు పట్టణ ప్రజలు కూడా కష్టాలు ఎదుర్కొన్నారు. కొంత మంది రైతులు రాత్రి వేళల్లో బావులకాడికి నీళ్లు పెట్టడానికి వెళ్లి విద్యుత్ షాక్, పాముకాటుకు గురై చనిపోయిన సందర్భాలు ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో ఉక్కపోతకు తట్టుకోలేక ఇన్వర్టర్లు పెట్టుకొన్నారు. దీంతో అదనపు ఆర్థికభారం పడేది. అప్పటి రోజులు తలుసుకుంటేనే భయం వేస్తుంది. ఇప్పుడు ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తుండడంతో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయి. మళ్లీ తెలంగాణలో పాత రోజులు రావద్దు. కాంగ్రెస్ పార్టీ రైతులను మళ్లా ఆగం చేద్దామని చూస్తున్నది. మూడు గంటల కరెంటుతో నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుంది. రైతులు, పట్టణ ప్రజలు, ఇండస్ట్రీస్ యజమానులు కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావద్దనే కోరుకుంటున్నారు.

## 10హెచ్‌పీ మోటర్లు ఎక్కడి నుంచి తేవాలె?


**-బొమ్మెర సాంబయ్య, రైతు, ఇల్లంద, వర్ధన్నపేట**

వర్ధన్నపేట: కాంగ్రెసోళ్లు 10 హెచ్‌పీ మోటర్లు అంటాండ్లు. ఈ మోటర్లను కొనుక్కోవాలంటే మాకు ఎంత ఖర్చయితదో వాళ్లే చెప్పాలె. రైతులందరూ 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే కరెంటు వస్తదో.. ట్రాన్స్‌ఫార్మర్లు పనిచేస్తయో లేదో కూడా చెప్పాలె! మూడు గంటలు మాత్రమే కరెంటు ఇస్తామంటాండ్లు. గట్లయితే రోజుకు ఒక్క ఎకరం కూడా నీళ్లు పారే పరిస్థితి ఉండదు. సన్న, చిన్నకారు రైతులు కూడా మూడు గంటల కరెంటుతోని వ్యవసాయం చేయగలుగుతరా. ఇవన్నీ కాంగ్రెస్ నాయకుల అవగాహనలేని మాటలు. రైతుల సమస్యలు, సంక్షేమంపై కాంగ్రెస్ నాయకులకు ఏమాత్రం అవగాహన లేదు. కేసీఆర్ సార్ రైతు కాబట్టే రైతుల సమస్యలు, వ్యవసాయ విధానం ఆయనకు తెలుసు. అందుకే తెలంగాణ రాగానే అన్ని గ్రామాలకు గోదావరి నీళ్లు తెచ్చి చెరువులు నింపిండు. దీనివల్ల చెరువుల నుంచి పొలాలకు నీళ్లు అందుతానై. కరెంటు కూడా 24 గంటలు ఉండడం వల్ల ఏ ఇబ్బంది లేకుంట పంటలు పండించుకుంటానం. కానీ కాంగ్రెస్ వస్తే రైతులు నట్టేట మునుగుతరు.



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**FLATS FOR SALE**



★2 x 3 BHK Luxury Flats for Sale Behind Circuit House & Vikas Nagar, Road No. 11. Loan Facility Available. Cell: 7382332244, 7799320832

NTW-321472

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

# అభివృద్ధిలో అగ్రగామి భూపాలపల్లి

- నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన
- మళ్లీ గెలిపిస్తే కేసీఆర్ సహకారంతో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్త
- ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ) : గడిచిన ఐదేళ్లలో సీఎం కేసీఆర్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులు తీసుకవచ్చి భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం భూపాలపల్లిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. భూపాలపల్లి అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారని తెలిపారు. వీటితో సమీకృత కలెక్టరేట్, జిల్లా పోలీస్ కార్యాలయం, మెడికల్ కళాశాల, సింగరేణి కార్మికులకు డబుల్ బెడ్ రూం క్వార్టర్లు, నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇచ్చినట్లు చెప్పారు. అంతేకాకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. భూపాలపల్లికి ఇంనీరింగ్ కళాశాల, మైనింగ్ కళాశాల, ఐటీ టవర్ ఇవ్వాలని, చిట్యాల మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, గోరికొత్తపల్లి మండలాభివృద్ధికి నిధులు ఇవ్వాలని వేదికపై ఉన్న సీఎం కేసీఆర్‌ను కోరారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ బైపాస్ రోడ్డును మంజూరు చేశారని, త్వరలో ప్రారంభం అవుతుందన్నారు. తన గెలుపును సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని, తద్వారా కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా చూడాలని ప్రజలను కోరారు. సభలో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్, వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభా రఘుపతిరావు, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బీ వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, ఎంపీపీ మందల లావణ్యా సాగర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేశ్‌గౌడ్, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు బడితెల సమ్మయ్య, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్‌నాయక్, సీనియర్ నాయకులు పైడిపల్లి రమేశ్, కుంచాల సదావిజయ్‌కుమార్, భారతక్క పాల్గొన్నారు.



నియోజకవర్గ పనులను కేసీఆర్‌కు వివరిస్తున్న ఎమ్మెల్యే గండ్ర, చిత్రంలో జ్యోతి

### కేసీఆర్ మూడోసారి సీఎం కావాలి

*– ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి*



కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా చూసేందుకు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలిపించాలని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14ఏళ్లు అవిశ్రాంత ఉద్యమం జరిగిందని, కేసీఆర్ మొక్కవోని దీక్షతో ఉద్యమాన్ని ముందుకు నడిపించారని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను పదేళ్లలో భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని రంగాల్లో ముందంజలో నిలిపి ఆదర్శంగా నిలిపారని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం ఒకప్పుడు ఎలా ఉండే.. ఇప్పుడు ఎలా ఉంది.. అడగందే అమ్మ అయినా అన్నం పెట్టదనే సామెత ఉంది. భూపాలపల్లి విషయంలో కేసీఆర్ మనం అడగకుండానే అన్నీ ఇచ్చి అభివృద్ధిలో ముందంజలో నిలిపాడన్నారు.